విద్యార్థులు నిపుణుల సలహాలు పాటించాలి

జన్నారం: మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య

జన్నారం, ఫిబ్రవరి 29 : విద్యార్థులు నిపుణుల సలహాలను పాటించి పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని డీఈవో యాదయ్య సూచించారు. గురువారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పైడిపెల్లి ఫంక్షన్ హాల్లో కలెక్టర్ సంతోష్, అడిషనల్ కలెక్టర్ రాహుల్ సూచన మేరకు నిర్వహించిన ప్రేరణ తరగతులకు హాజరై మాట్లాడారు. ప్రశ్నాపత్రాలపై పూర్తి అవగాహన తెచ్చుకొని సమర్థవంతగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి, ఎంఈవో విజయ్‌కుమార్, సెక్టోరియల్ అధికారి సత్యనారాయణమూర్తి, ఎంపీవో రమేశ్, విషయ నిపుణులు జనార్దన్, విజయకాంత్, నగేశ్, డాక్టర్ శివదాస్, చంద్రిక, రాజన్న, సైకాలజిస్టులు ఖాసిం, ప్రకాశ్‌నాయక్, కవిత, హెచ్ ఎంలు రాజమౌళి, రామన్న, కమలాకర్, శ్రీనివాస్, రాజేందర్, అజయ్, ప్రభావతి, కిషన్, విద్యార్థులు ఉన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

దండేపల్లి, ఫిబ్రవరి 29: పదోతరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ సూచించారు. గురువారం ముత్యంపేటలోని ఓ పంక్షన్ హాల్లో మండలంలోని పదోతర గతి విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం నిర్వహింగా ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులకు ప్రతి సబ్జెక్టు పై అవగాహన పెంచుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి చిన్నయ్య, సైకాలజిస్ట్ ఖాసిం, ఎంపీడీవో ప్రసాద్, ఎంపీవో శ్రీనివాస్, క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణమూర్తి, రిసోర్స్ పర్సన్ రవీందర్, నీలాదేవి, నీలేశ్, దుర్గాప్రసాద్, కిషన్, రాజన్న, నర్సింహులు, సతీశ్, శర్ఫొద్దీన్, మనోహర్, హెచ్ఎంలు, సీసీవోలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

నమూనా ఎన్నికలు నిర్వహించాలి

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 29 : జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలో ఆరు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు నమూనా పోలింగ్ నిర్వహించాలని డీఈవో యాదయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 5 లోగా పోలింగ్ షార్ట్ వీడియోస్, ఫొటోస్, రిపోర్టులను deomncl@gmail.comకు పంపాలన్నారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులతో పాటు అందుబాటులో ఉన్న ఆర్ట్ టీచర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు కో ఆర్డినేటర్ కే చౌదరి, ఎన్‌జీసీ కో ఆర్డినేటర్ యోగేశ్వర్‌ను సెల్ నంబర్లు 8328363596, 98492 54747లో సంప్రదించవచ్చన్నారు.

ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రారంభం

దండేపల్లి, ఫిబ్రవరి29: మండలంలో గురువారం ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యాయి. విద్యార్థులు గంట ముందే కేంద్రాలకు చేరుకున్నారు. మొదటి రోజు కావడంతో విద్యార్థులు హాల్‌టికెట్ నంబర్లు, రూములు చూసుకోవడానికి కొంత ఇబ్బంది పడ్డారు. విద్యార్థులను ప్రధాన గేటు వద్ద సిబ్బంది తనిఖీ చేసి లోపలికి పంపించారు. మొదటి రోజు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 231 మందికి 226 మంది హాజరుకాగా ఐదుగురు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ శోభ, డిపార్ట్‌మెంటల్ అధికారి బాపురావు తెలిపారు.

121ఎంసిఎల్29ః జన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షకేంద్రాన్ని తనిఖీ చేసిన సీఐ ఏ నరేందర్
ఇంటర్ పరీక్షా కేంద్రాల తనిఖీ

జన్నారం, ఫిబ్రవరి 29 :మండల కేంద్రంలోని ప్రభుత్వ , కరిమల జూనియర్ కళాశాలల్లో నిర్వహిస్తున్న ఇంటర్ సెకండియర్ పరీక్షా కేంద్రాలను లక్షెట్టిపేట సీఐ నరేందర్ గురువారం తనిఖీ చేశారు. విద్యార్థులు మాస్ కాపీయింగ్‌పై ఆధారపడకుండా సొంతంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు పొందాలని సూచించారు. ఆయన వెంట ఎస్ఐ సతీశ్ ఉన్నారు.

ఫైలేరియాను పారదోలుదాం

మందమర్రి/ మందమర్రి రూరల్, ఫిబ్రవరి 29: జిల్లాలో ఫైలేరియా వ్యాధిని పారదోలుదామని జిల్లా వైద్యాధికారి సుబ్బారాయుడు పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి అందుగులపేట్, నార్లాపూర్ గ్రామ ప్రజలకు బోదకాలుపై అవగాహన కల్పించారు. రాత్రి 8 నుంచి 12 గంటల వరకు రక్త నమూనాలు సేకరించి, బాధితులను గుర్తించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారి రమేశ్ మాట్లాడుతూ 6 టీం ల వైద్య సిబ్బంది 300 మందికి రక్త పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా ప్రోగ్రాం అధికారి అనిత, సబ్ యూనిట్ అధికారి నాందేవ్, సీహెచ్‌వో గంగాధర్, చంద్రశేఖర్ మున్సిపల్ సిబ్బంది శిరీష్, శ్యామ్‌సుందర్, శ్యాంబాబు ఏఎన్ఎంలు, ఆర్పీలు పాల్గొన్నారు.

రక్త నమూనాల సేకరణ

భీమారం, ఫిబ్రవరి 29 : బోదకాలని నివారణకు మండల కేంద్రంలో బుధవారం రాత్రి వైద్య సిబ్బంది రక్త నమూనాలను తీసుకున్నారు. ఆరు టీంలుగా ఏర్పడి రాత్రి 9 గంటల నుంచి 11 గంటల వరకు పలు కాలనీల్లో ప్రజల నుంచిరక్త నమూనాలను సేకరించారు. ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

'గృహజ్యోతి'ని పాఠశాలకు అమలు చేయాలి

కోటపల్లి, ఫిబ్రవరి 29 : గృహజ్యోతి పథకాన్ని ప్రభుత్వ పాఠశాలకు అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు కోరారు. గురువారం దేవులవాడ జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి మాట్లాడారు. పేద విద్యార్థులు చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాలలకు కూడా గృహజ్యోతి పథకాన్ని అమలు చేస్తే బాగుంటుందన్నారు.

ఆపరేటర్ కుటుంబానికి చేయూత

దండేపల్లి, ఫిబ్రవరి29: మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా పనిచేసిన పవయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు.నిరుపేద కుటుంబం కావడంతో తోటి విద్యుత్ సిబ్బంది రూ.52వేలు వారి పిల్లల పేరు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో లక్షెట్టిపేట ఏడీఈ ప్రభాకర్‌రావు, జన్నారం సబ్ ఇంజినీర్ అజయ్, లైన్‌మన్ పూరెల్ల నాగన్న, శ్రీనివాస్, సిబ్బంది సంతోష్, రాజు, రమేశ్, గంగన్న, సత్యం, విజయ్ ఉన్నారు.

డిగ్రీ కళాశాల అడ్మిషన్ల కరపత్రం ఆవిష్కరణ

బెల్లంపల్లి, ఫిబ్రవరి 29 : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యాసంవత్సరం అడ్మిషన్ల కరపత్రాన్ని గురువారం ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్ విడుదల చేశారు. కళాశాలలో ఉత్తీర్ణత శాతం, సౌకర్యాలు, న్యాక్ గుర్తింపు ఇతర సమాచారంతో కరపత్రాన్ని ప్రత్యేకంగా రూపొందించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఇంటర్ పూర్తయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, లెక్చరర్లు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 29 : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ కృషి చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం మంచిర్యాలలో సంఘ సభ్యత్వ నమోదులో పాల్గొని మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు ధరణికోట వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి సూరినేని గంగాధర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సాంబయ్య, వెంకటేశ్, మురళీధర్ పాల్గొన్నారు.

ఓటీఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

సీసీసీ నస్పూర్, ఫిబ్రవరి 29: నస్పూర్ పట్టణ ప్రజలు వన్ టైమ్ స్కీమ్(ఓటీఎస్)ను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సతీశ్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. 2022-23 వరకు ఉన్న ఆస్తిపన్ను బకాయిలపై 90 శాతం వడ్డీ మాఫీ ఉందని తెలిపారు. మార్చి 31 వరకు ఆస్తిపన్ను బకాయిల చెల్లింపునకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. నివాస, వాణిజ్య గృహ పన్నులను 31లోపు చెల్లించి, 90శాతం వడ్డీ మాఫీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 29 : జిల్లా కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో 3 నెలల ఫౌండేషన్ కోర్సుకు నిరుద్యోగ అభ్యర్థులకు రెసిడెన్షియల్ పద్ధతిలో ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ ఉపసంచాలకుడు రవీందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలతో పాటు బ్యాంకింగ్, ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ నిర్వహించే ఉద్యోగాల కోసం 100 మందికి శిక్షణ ఇస్తారన్నారు. డిగ్రీ ఉత్తీర్ణులైనవారు మార్చి 6 లోగా www.tsstudy circle. co.inలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 10న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రవేశ పరీక్ష ఉంటుదని చెప్పారు. మార్చి 18 నుంచి జూన్ 17 వరకు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 9441 333348లో సంప్రదించాలన్నారు.

పశుగ్రాసంపై అవగాహన

దండేపల్లి, ఫిబ్రవరి 29: మాదాపూర్‌లో మండల పశువైద్యాధికారి ధన్‌రాజ్ ఆధ్వర్యంలో గురువారం పశుగ్రాస పెంపకం, పశువుల్లో కృత్రిమ గర్భధారణపై అవగాహన కల్పించారు. ఎంపీటీసీ నవీన్, పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

భీమారం, ఫిబ్రవరి 29 : వేసవిలో మొక్కల పెంపకంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి, శిశుసంక్షేమ జిల్లా అధికారి చిన్నయ్య సూచించారు. భీమారం గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సరీని ఎంపీడీవో రాధారాథోడ్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

బెల్లంపల్లి, ఫిబ్రవరి 29 : స్టేషన్ ఏరియా బస్టాండ్‌లో ఓ అనాథ మృతి చెందగా స్థానికులు మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేతకు సమాచారం అందించారు. వెంటనే ఆమె పోలీస్ సిబ్బందికి సమాచారం అందించి, మున్సిపల్ సహకారంతో దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించారు. నాయకులు శ్రీనాథ్, మున్సిపల్ ఎస్ఐ ఉదయ్, జవాన్లు ఇంద్రపాల్, రామస్వామి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ప్రోత్సాహకాలు

కోటపల్లి, ఫిబ్రవరి 29 : పారుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులు నర్సింగ్, సతీశ్‌కు హెచ్ఎం యోగేశ్వర్ ప్రోత్సాహకాలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్, పావని, భిక్కు, వాణిశ్రీ, విలాస్ జాదవ్, సంతోష్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మందమర్రి రూరల్: అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ చంద్రశేఖర్

మందమర్రి రూరల్, ఫిబ్రవరి 29: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. గురువారం చిర్రాకుంటలో కొమురయ్య ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా పౌరహక్కులకు భంగం వాటిల్లితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐ రాజశేఖర్ ఉన్నారు.

పౌరహక్కుల దినోత్సవం

తాండూర్, ఫిబ్రవరి 29 : బోయపల్లిలో గురువారం ఎంపీడీవో శ్రీనివాస్, ఏఎస్ఐ లక్ష్మణ్, గిర్దావర్ అంజన్‌కుమార్ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. అంటరానితనాన్ని రూపుమాపాలని సూచించారు. హెచ్‌డబ్ల్యూవో మల్లేశ్, కార్యదర్శి రమేశ్, హెచ్ఎం మధుసూదన్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, గామస్తులు పాల్గొన్నారు.

నంనూర్‌లో ..

హాజీపూర్, ఫిబ్రవరి 29 : నంనూర్‌లో గురువారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. అధికారులు ఎస్సీ, ఎస్టీ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. తహసీల్దార్ సతీశ్‌కుమార్, ఎస్ఐ సురేశ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ హరిత, ఆర్ఐ మంగ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

రామకృష్ణాపూర్: ఎజెండా చదివి వినిపిస్తున్న మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ

చెన్నూర్, ఫిబ్రవరి 29: చెన్నూర్ పట్టణంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చన గిల్డా పేర్కొన్నారు. గురువారం చైర్‌పర్సన్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించగా కౌన్సిలర్లు పట్టణంలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని కోరారు. మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై చర్చించి తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కమిషనర్ గంగాధర్, ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణ, ఏఈ సాయికిరణ్, మిషన్ భగీరథ ఏఈ సరిత పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 29: క్యాతనపల్లి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ జంగం కళ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో 8 అంశాలతో కూడిన ఎజెండాను మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ చదివి వినిపించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఒక అంశాన్ని టేబుల్ ఎజెండాగా ప్రతిపాదించగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్‌రెడ్డి, మున్సిపల్ ఏఈ అచ్యుత్, టీపీబీవో రాజ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ వసంత్, సీహెచ్ ప్రదీప్‌కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలతో జీవితాలు చిన్నాభిన్నం

చెన్నూర్ రూరల్: మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీదేవి

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 29 : మాదకద్రవ్యాలు జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వంగ చక్రపాణి పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులతో మాదకద్రవ్య నివారణపై ప్రమాణం చేయించారు. కళాశాల మాదకద్రవ్య నివారణ కమిటీ అధ్యక్షుడు ఎంవీ పట్వర్ధన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు కిశోర్‌కుమార్, సంతోష్, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ, అధ్యాపకులు శ్రీనివాస్, శంకరయ్య, రాహుల్, కనకలక్ష్మి, రాజు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నివారణపై అవగాహన

చెన్నూర్ రూరల్, ఫిబ్రవరి 29: కిష్టంపేట డిగ్రీ కళాశాలలో రసాయన, జంతుశాస్త్రం డిపార్ట్‌మెంట్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై గురువారం విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎండీ సర్వర్ పాషా, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

దండేపల్లి, ఫిబ్రవరి 29: మాకులపేటలో శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి సహిత నవగ్రహ స్థిర యంత్ర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్ రాజవ్వ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ హెడ్డాఫీస్ ఎదుట నాయకుల ధర్నా

కార్పొరేట్ హెడ్డాఫీస్ ముందు ధర్నా చేస్తున్న టీబీజీకేఎస్, ఏఐటీయూసీ నాయకులు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 29: సింగరేణిలో నెలకొన్న మైనింగ్ స్టాఫ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీబీజీకేఎస్, ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు కొత్తగూడెం హెడ్డాఫీస్ ఎదుట గురువారం ధర్నా చేశారు. అనంతరం టీబీజీకేఎస్ కేంద్ర నాయకుడు అన్వేష్‌రెడ్డి, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, మారెపల్లి బాబు, బాలకృష్ణ, శివ జీఎం పర్సనల్ హన్మంతరావుకు వినతిపత్రం ఇచ్చారు.

వైద్యం వికటించి మహిళ మృతి !

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 29: మంచిర్యాలలోని ఓ ప్రైవేట్ దవాఖానలో వైద్యం వికటించి మహిళ మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. చెన్నూర్, బొట్టిగుడెం ఏరియాకు చెందిన జోడు మధునక్క (45) కడుపు నొప్పి రావడంతో మూడు రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని శ్రీనివాస నర్సింగ్ హోంకు తీసుకొచ్చారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి గర్భసంచికి గడ్డలు ఉన్నాయని వెంటనే తీసేయాలని, 3 యూనిట్ల రక్త ఎక్కించాలని కుటుంబసభ్యులకు తెలిపారు. బ్లడ్ ఎక్కించిన మరుసటి రోజు వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించి గర్భసంచిని తొలగించారు. గురువారం ఉదయం 3 గంటల ప్రాంతంలో గుండెలో నొప్పి , శ్వాస అందక పోవడంతో మృతి చెందిందని భర్త పోశం తెలిపారు. బంధువులు ఆందోళన చేపట్టడంతో పట్టణ పోలీసులు దవాఖానకు చేరుకొని వివరాలు సేకరించారు. మృతిరాలి బంధువులు ఆందోనకు దిగకుండా రూ.6 లక్షలు ముట్టజెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. దీనిపై దవాఖాన నిర్వాహకుడు డా.శ్రీనివాస్ను వివరణ కోరగా పేషెంట్ కడుపులో గడ్డ పగిలి బ్లీడింగ్‌తో ఉండగా బంధువులు దవాఖానకు తీసుకొచ్చారన్నారు. వెంటనే పరీక్షలు నిర్వహించి రక్తం తక్కువగా ఉండడంతో బ్లడ్ ఎక్కించి మరుసటి రోజు శస్త్ర చికిత్స చేసి గర్భసంచిని తొలగించినట్లు వెల్లడించారు. గురువారం గుండె నొప్పి వచ్చి శ్వాస తీసుకోవడం ఇబ్బంది కావడంతో వెంటనే స్పందించి వెంటిలేటర్ పెడుతుండగా మృతిచెందిందని తెలిపారు. మృతికి గుండెపోటు రావడమే కారణమన్నారు. పేద కుటుంబం కావడంతో మానవతా దృక్పథంతో రూ.2 లక్షలు ఇస్తామన్నామని చెప్పామన్నారు. మృతురాలి బంధువులు మధునక్క సాధారణంగానే మృతి చెందిందని, వైద్యుల తప్పిందం లేదని లెటర్ రాసిచ్చి మృతదేహాన్ని తీసుకెళ్లారన్నారు. మృతిరాలికి ముగ్గురు పిల్లలు ఉన్నారు.

అంధుల పాఠశాలకు సహకరించాలి

సీసీసీ నస్పూర్, ఫిబ్రవరి 29: విలేజ్‌శ్రీరాంపూర్‌లో ఉన్న సాయిదృష్టి అంధుల ఆశ్రమ పాఠశాల, వృద్ధాశ్రమ అభివృద్ధికి దాతలు సహకరించాలని సాయిదృష్టి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ కండె కృష్ణ కోరారు. గురువారం పాఠశాలలో నూతనంగా నిర్మించిన వంట గదిని ప్రముఖ వైద్యుడు కృష్ణారెడ్డి ప్రారంభించారు. అనంతరం గీతా సత్సంగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వయోవృద్ధులకు నూతన వస్త్రాలు అందజేశారు. అనంతరం ఆశ్రమ నిర్వహణకు విజయలక్ష్మి, డాక్టర్ కృష్ణారెడ్డి రూ.15వేలు, రోజారాణి, చంద్రమౌళి రూ.1116 విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో సాయిదృష్టి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ రవీందర్‌రావు, కోశాధికారి నరేందర్, కోఆర్డినేటర్ వసుమతి, రుక్మిణి, కండె ప్రభులింగం, భగవద్గీత అధ్యయన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

సింగరేణి

కార్మికుల సంక్షేమానికి కృషి

మందమర్రి, ఫిబ్రవరి 29: బొగ్గు ఉత్పత్తితో పాటు ఉద్యోగులు, కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు సింగరేణి మందమర్రి ఏరియా జీఎం మనోహర్ తెలిపారు. ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మందమర్రి ఏరియాలోని అన్ని గనుల ఉద్యోగులు, కార్మికులకు గడచిన రెండు నెలల్లో మల్టీ డిపార్ట్‌మెంట్ బృందాలు కల్పించిన అవగాహన సత్ఫలితాలను ఇచ్చిందన్నారు. ఏరియాలోని అన్ని విభాగాల్లో సమావేశాలు నిర్వహించి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధన, ఖర్చుల తగ్గింపు తదితర విషయాలపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. భూగర్భ గనుల్లో వనరులను ఉపయోగించి బొగ్గు ఉత్పత్తిని పెంచుకునే అవకాశం ఉందన్నారు. ఈ నెల 21 నుంచి నాలుగు రోజుల పాటు ఆర్కే 1ఏ గని సమీపంలో నిర్వహించిన సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేసిన వారందరినీ అభినందించారు. సింగరేణి సీఎండీ బలరాం ఆదేశాల మేరకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో సోలార్, డ్రోన్ టెక్నీషియన్ కోర్సులు ముగిశాయని, వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామని తెలిపారు. ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ ఫిబ్రవరిలో 136 మందికి పదోన్నతులు కల్పించినట్లు చెప్పారు. ఏరియాలో ఇప్పటి వరకు 5196 మంది పదవీ విరమణ పొందిన కార్మికులకు వైద్య సౌకర్యం పొందేందుకు గుర్తింపు మెడికల్ కార్డులను అందజేసినట్లు వెల్లడించారు.

మందమర్రిలో 90 శాతం బొగ్గు ఉత్పత్తి

సింగరేణి మందమర్రి ఏరియాలో ఫిబ్రవరిలో 90 శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించినట్లు ఏరియా జనరల్ మేనేజర్ మనోహర్ తెలిపారు. ఏరియా లక్ష్యం 4,17,500 టన్నులకు గాను 3,75,127 టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించిందని వెల్లడించారు. ఏరియాలోని ఆర్కే ఓసీ 117 శాతం ఉత్పత్తిని సాధించగా కేకే ఓసీ 97 శాతం ఉత్పత్తిని సాధించిందని చెప్పారు. ఆర్కే ఓసీ లక్ష్యం లక్షా 50 వేల టన్నులకు గాను లక్షా 76,026 టన్నుల ఉత్పత్తిని సాధించిందని, కేకే ఓసీ లక్ష్యం లక్షా 60 వేల టన్నులకు గాను లక్షా 55 వేల 763 టన్నుల ఉత్పత్తిని సాధించిందని వివరించారు. భూగర్భ గనుల్లో కేకే 5గని లక్ష్యం 16 వేల టన్నులకు గాను 16,578 టన్నులతో 104 శాతం ఉత్పత్తిని సాధించగా కాసిపేట గని 37 వేల టన్నులు కాగా 12,345 టన్నులు, కాసిపేట 2వ గని 24500 టన్నులు కాగా 8399 టన్నులు, శాంతిఖని 30 వేలకు గాను 6016 టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించినట్లు వెల్లడించారు. సమావేశంలో ఆర్కే ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ గోవింద రావు, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, డీవైపీఎం ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ కార్మికులకు సన్మానం

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 29: శ్రీరాంపూర్ ఏరియా గనులపై పని చేసి విరమణ పొందిఏ కార్మికులను గురువారం అధికారులు సత్కరించారు. ఆర్కే న్యూటెక్‌లో ట్రామర